వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 15 జూన్ 2023

## ఆధార్ ఆధారిత సమాచార దుర్వినియోగం కేసులో
### అంతర్‌రాష్ట్ర సైబర్ నేరగాడు అరెస్ట్
**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

కడప క్రైం, జూన్ 14, ప్రభాతవార్త:

ఆధార్ ఆధారిత సమాచార దుర్వినియోగం కేసులో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అంతర్ రాష్ట్ర సైబర్ నేరగాడు ఖలందర్ సాహాను కడప టుటౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డుకు అనుసంధానంగా ఉన్న వేలి ముద్రలను డూప్లికేట్ చేసి జనాల బ్యాంకు ఖాతాలో నగదు కొల్లగొట్టిన నిందితుడని ప్రజలు తమ ఆధార్‌ను బయోమెట్రిక్ లాక్ లేదా తగు భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. కడప టుటౌన్ పరిధిలో నమోదైన కేసుకు సంబంధించిన స్మగ్లర్ ఖలందర్ సాహాను జార్ఖండ్‌లో కడప టుటౌన్ పోలీసుల బృందం అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి ల్యాప్‌టాప్, ఫింగర్‌ప్రింట్ స్కానర్, మొబైల్ ఫోన్, 7 సిమ్‌కార్డులు, బ్యాంక్ పాస్ పుస్తకం స్వాధీనం చేసుకొని విచారిస్తున్నామన్నారు. ప్రజలు తమ యొక్క ఆధార్‌లను బయోమెట్రిక్ లాక్ లేదా తగు భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అన్బురాజన్ సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే సైబర్‌క్రైం.గో.ఇన్ లలేదా 1930కి పిర్యాదు చేయాలన్నారు.

## విత్తన విక్రయ కేంద్రాలు తనిఖీ

దువ్వూరు, జూన్ 14, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులోని విత్తన విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దువ్వూరులోని మెయిన్ రోడ్డులోని దుకాణాలలో వరి విత్తనాలు పరిశీలించారు. విత్తనాలకు సంబంధించి శాంపిల్స్ సేకరించి ప్రయోగశాలకు పంపిస్తున్నామన్నారు. ప్రయోగశాలలో విత్తనం మొలక శాతం 90% శాతం పైగా ఉండాలని ఉండాలన్నారు. 90 శాతం లోపుంటే ఆ విత్తనాలు నికిలీ విత్తనాలుగా తేలుస్తామన్నారు. సుమారు 4 రకాలకు సంబంధించి విత్తన శాంపిల్స్ సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విక్రయదారుల నుంచి రషీదు తీసుకోవాలన్నారు. అందులో విత్తన ప్యాకెట్లకు చెందిన తయారు చేసిన నెల, బ్యాచ్ నెంబరు నమోదు చేయించుకుంటే మొలక రాకుంటే వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. దుకాణదారులు కూడా మంచి విత్తనాలు అమ్మాలని లేకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# అన్నమయ్య ప్రాజెక్టు నీటివిడుదల సామర్థ్యం 8 లక్షల క్యూసెక్కులకు పెంపు?

**- ప్రాజెక్టు పునర్నిర్మాణ ఇన్వెస్టిగేషన్ పనులు ప్రారంభం - 2003, 2019, 2021 దుర్ఘటనల నేపథ్యంలో నిర్ణయం**

**- ప్రాజెక్టును పరిశీలించి వెళ్లిన కేంద్ర జలసంఘం, సిడిఒ ఇంజనీర్లు**

**వార్త ప్రత్యేకం**

అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంలో భారీగా మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కని పిస్తున్నాయి. టెండర్లు ముగిసిన తర్వాత ప్రాజెక్టు ఇన్వెస్టిగేషన్ పనులు జరుగుతున్నాయి. ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా వెలుగు చూస్తున్న సాంకేతికపరమైన కారణాలతో టెండర్లకు ముందు అధికారులు సిద్ధం చేసిన డిజైన్లు, అంచనాల్లో మార్పులు చేయాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రధానంగా ప్రాజెక్టుకు పోటెత్తుతున్న వరదనీటి ఉపద్రవాన్ని తట్టుకునేందుకు వీలుగా నీటి విడుదల సామర్థ్యం అనుకున్న దానికంటే 1 లక్ష నుంచి 2.50 లక్షల క్యూసెక్కులు అధనంగా పెరిగి ఆ మేరకు డిజైన్ మారే అవకాశాలు కన్పిస్తున్నాయి. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలో 22500 ఎకరాల ఆయకట్టుకు నీరందించే అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంపై 'వార్త' అందిస్తున్న ప్రత్యేక కథనమిది.

రాజంపేట అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త

2.242 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్టు 2003, 2019 ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవడం, 2021 నవంబరు 19న భారీ వరదలతో ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయింది. ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయిన తర్వాత ప్రాజెక్టు పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించింది. నిపుణుల కమిటీ పరిశీలన తర్వాత జలవనరులశాఖ అధికారులు ప్రాజెక్టు పునర్నిర్మాణానికి అంచనాలు రూపొందించారు. అందులో భాగంగా ప్రస్తుతమున్న 5 గేట్లతో పాటు మరో 16 గేట్లను ఏర్పాటు చేసి ఎర్త్‌డ్యామ్‌ను తొలగించి పూర్తిగా కాంక్రీట్‌డ్యాం నిర్మించాని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 787.77 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పునర్నిర్మాణానికి గత యేడాది నవంబరు 2న ప్రభుత్వం జిఒ జారీ చేసింది. ఈ మేరకు పరిపాలనాపరమైన ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబరు 21న 635 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పునర్నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఈ యేడాది జనవరిలో టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. మార్చి మొదటివారంలో అన్నమయ్య ప్రాజెక్టు టెండర్లకు రాష్ట్రస్థాయి స్టాండింగ్ కమిటి ఆమోదముద్ర వేసింది. 3.94 శాతం ఎక్సెస్‌తో హైదరాబాదుకు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ పనులు చేజిక్కించుకొంది. మార్చి 27న నిర్మాణ సంస్థ పనులు చేపట్టేందుకు అగ్రిమెంట్ చేసుకొంది. 660.23 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించారు. అందులో భాగంగా సంస్థ ఇన్వెస్టిగేషన్ పనులు చేపట్టింది. ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయిన ప్రాంతంలో సాయిల్ టెస్టింగ్ నిర్వహించారు. నదీగర్భంలో ఎంత లోతు వరకు ఇసుక నిక్షిప్తమై ఉందో తెలుసుకునేందుకు 20 చోట్ల డ్రిల్లింగ్ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పనులు జరుగుతున్నాయి. టెండర్లకు ముందు అధికారులు రూపొందించిన అంచనాల ప్రకారం నదీగర్భంలో 30 మీటర్ల లోతువరకు ఇసుక ఉంటుందని భావించి అంతలోతు నుంచి ఫౌండేషన్ పనులు చేపట్టాల్సి ఉంటుందని అంచనాలు రూపొందించారు. అయితే తాజాగా చేపట్టిన ఇన్వెస్టిగేషన్‌లో ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయిన ప్రాంతంలో చేపట్టిన డ్రిల్లింగ్, టెస్టింగ్ పనుల్లో నదీగర్భంలో అతితక్కువ అంటే 20 మీటర్ల లోతు వరకు ఇసుక ఉంది. అత్యధికంగా కొన్ని డ్రిల్లింగ్ పాయింట్లలో 40 మీటర్ల లోతు వరకు కూడా ఇసుక ఉన్నట్లు తెలుస్తోంది. 130 మీటరు వద్ద స్పిల్‌వే పక్కన చాలా లోతువరకు ఇసుక ఉన్నట్లు సమాచారం. కొన్ని డ్రిల్లింగ్ పాయింట్లలో 20 మీటర్లు, మరికొన్నిచోట్ల 20 మీటర్ల లోతులోనే రాక్‌సాయిల్ కూడా కనిపించినట్లు తెలుస్తోంది. ఈ తేడాను ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులకు సంబంధించి డిజైన్‌లు సిద్ధం చేస్తున్న సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు రత్నకుమార్‌తో పాటు కేంద్ర జలసంఘం అసిస్టెంట్ డైరెక్టర్ నితిన్, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటిలోని సభ్యులు విశ్రాంత ఇంజనీరింగ్ చీఫ్ గిరిధర్‌రెడ్డి, కడప చీఫ్ ఇంజనీరు హరినారాయణరెడ్డిలు ఇన్వెస్టిగేషన్ పనులు పరిశీలించారు. ఉన్నతస్థాయిలో చర్చించారు. డిజైన్‌లు మారే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని తెలుస్తోంది. నవంబరులో జలవనరులశాఖ జిల్లా అధికారులు పంపిన నివేదికలో వరదనీటి విడుదల సామర్థ్యం 5.60 లక్షల క్యూసెక్కులు కాగా తాజాగా ఇన్వెస్టిగేషన్ తర్వాత ఆరీగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. 6 లక్షల నుంచి 8 లక్షల క్యూసెక్కులు నీరు విడుదల చేసేలా డిజైన్ మారే అవకాశం ఉందని తెలుస్తోంది. 3 సార్లు జరిగిన దుర్ఘటనలను అధ్యయం చేసిన తర్వాత అన్నమయ్య ప్రాజెక్టుకు కేవలం 16 సంవత్సరాల్లో 3 సార్లు భారీగా వరదలు రావడం, ప్రతిసారి సామర్థ్యానికి మించి 2 నుంచి 3 రెట్లు అధికంగా వరదనీరు వచ్చిన విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గత యేడాది నవంబరు 19న కూడా 4 లక్షల క్యూసెక్కుల పైబడి వరదనీరు పోటెత్తిందని అధికారికంగానే గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈ గణాంకాలను పరిశీలించిన మీదట భవిష్యత్తులో కనీసం ఒక రెట్టు అధికంగా వరద వచ్చినా 8 లక్షల క్యూసెక్కులుగా అంచనా వేస్తున్నట్లు సమాచారం. అందుకే ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యాన్ని భారీగా పెంచడం ద్వారానే భవిష్యత్తులో అన్నమయ్య ప్రాజెక్టుకు వరదముప్పు తలెత్తకుండా నివారించవచ్చునని ఉన్నతస్థాయిలో చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. మొత్తానికి తుది డిజైన్‌లు, ఇన్వెస్టిగేషన్ పనులు పూర్తయితే కాని స్పష్టత రాదు. అయితే ప్రాజెక్టు నీటివిడదల సామర్థ్యం పెరగడం దాదాపు ఖాయమైన నేపథ్యంలో ప్రాజెక్టు గేట్ల సైజు పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



అన్నమయ్య ప్రాజెక్టు స్పిల్‌వే పక్కనే ఇన్వెస్టిగేషన్ పనుల్లో డ్రిల్లింగ్ చేస్తున్న దృశ్యం



ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయిన ప్రాంతంలో నదిలో సాయిల్ టెస్టింగ్ అధునాతన యంత్రంతో నదీగర్భంలో డ్రిల్లింగ్ చేస్తున్న దృశ్యం

## జూన్ 23 నుంచి నెలపాటు జగనన్న సురక్షా కార్యక్రమం
**జూలై 1 నుంచి ఈ క్రాప్ బుకింగ్ ప్రారంభించాలి**
**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లను ఆదేశించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్**

రాయచోటి, జూన్ 14, ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 23 నుంచి నెలపాటు జగనన్న సురక్షా కార్యక్రమం నిర్వహించనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ విసి హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జిల్లా ఎస్పీ గంగాధర్ రావు, జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, అదనపు ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ కృష్ణా నాయక్, హౌసింగ్ పీడీ శివయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరావ్, ఇరిగేషన్ జిల్లా అధికారి కృష్ణమూర్తి, డ్వామా పిడి మద్దిలేటి, పీఆర్ ఎస్‌ఈ జయచంద్ర, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం వచ్చే వినతుల పరిష్కారంలో క్వాలిటీ అన్నది చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పుతున్నామన్నారు. ఒకవేళ గ్రీవెన్స్ రిజెక్ట్ చేస్తే సంబంధిత ఫిర్యాదుదారు ఇంటికి వెళ్లి ఎందుకు రిజెక్షన్ గురైందో వారికి వివరించాలన్నారు. పరిశీలించని గ్రీవెన్స్ ఏమైనా ఉంటే 24 గంటల్లోగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 23వ తేదీ నుంచి జూలై 23వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారన్నారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఇల్లు కడుతున్నం. ఇప్పటివరకు సుమారు 3.9 లక్షల వరకు ఇల్లు పూర్తయ్యాయి. రూఫ్ లెవెల్, ఆపై ఉన్నవి సుమారు 5.27 లక్షలు ఉన్నాయి. వీటిని త్వరగతిన పూర్తిచేసేలా చూడాలన్నారు. ఖరీఫ్ పనులు ప్రారంభమయ్యాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొరత రాకుండా చూడాలన్నారు. జులై ఒకటి నుంచి ఈ క్రాఫ్ బుకింగ్ ప్రారంభించాలన్నారు. జగనన్నకు చెబుదాం, గడప గడపకు మన ప్రభుత్వం పనులు, బిల్లుల అప్లోడ్, ఎంజిఎన్ఆర్‌ఈజిఎస్ పనులు, లేబర్ బడ్జెట్, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డా.వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, ఎఎంసియులు మరియు బిఎంసియులు, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీల భవన నిర్మాణాలు, జగనన్న హౌసింగ్ ప్రోగ్రాం, వ్యవసాయం మరియు నీటి విడుదల, వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష పథకం, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి పలు సూచనలు ఇచ్చారు.

## నివాసాల మధ్య మందు దుకాణాలు
**రహదారులు, పంట పొలాల్ల కుప్పలుగా ఖాళీ బాటిళ్లు**
**ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు**

చిట్వేలి, జూన్ 20 ప్రభాతవార్త

ప్రభుత్వం స్వయంగా నిర్వహిస్తున్న మందు దుకాణాలు, నివాసాల మధ్య ఉండడంతో ప్రజలు పలు ఇక్కట్లకు గురవుతున్నారు. మందు షేవించే మందుబాబులు సాయంత్రం అయితే చాలు మందు దుకాణాల వద్ద సరంజామతో వాలిపోతున్నారు. దీనికితోడు అటువైపు ఇటువైపు పరిసర ప్రాంతాల్లో వెలసిన కూల్‌డ్రింక్ షాపులు మినీ బ్రాందిషాపులుగా తయారయ్యాయి. అక్కడ మందుబాబులు వదిలి వెళ్లే వ్యర్థాలు తొలగింపు మాత్రం ఎవరికి పట్టడం లేదు. దీనికితోడు కొందరు పోకిరిలు రోడ్లపక్కనే కూర్చొని మందును సేవించి బాటిళ్లను రోడ్లపై వదిలివేయడంతో వ్యవసాయ భూములవారికి, పాదచారులకు ఇబ్బందిగా మారుతోంది. మైలపల్లె రహదారిలో ఉన్న బ్రాందిషాపు వద్ద సాయంత్రం వ్యాయామం కోసం నడిచి వెళ్లేవారికి పక్కనే ఉన్న సాయిబాబా గుడికి వెళ్లే మహిళలకు, భక్తులకు నివాసాల మధ్యన ఉన్న బ్రాందీషాపు నిర్వహణతో మందుబాబులు చేసే చేష్టలతో పలు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ మధ్యన పల్లెల్లో కూడా యధేచ్ఛగా మందు దొరకడంపై పలు విమర్శలు వినపడుతున్నాయి. వీటన్నింటిపై పర్యవేక్షణ నిర్వహించి చక్కదిద్దాల్సిన ఆబ్కారిశాఖ కన్నెత్తి చూడడం లేదు. స్థానిక పోలీసులైనా సాయంత్రం సమయంలో ఇటువైపుగా వచ్చి మందు బాబులను కట్టడి చేయాలని మహిళలు పెద్దఎత్తున కోరుతున్నారు.



కుప్పలు పడి ఉన్న మందు బాటిళ్లు

## వృద్ధురాలు అనుమానాస్పద మృతి
**సంఘటనా స్థలంను పరిశీలించిన ఏఎస్పీ**

రాజుపాళెం, జూన్14, ప్రభాతవార్త



మృతి చెందిన మహిళ పుత్తాలక్షుమ్మ

మండల పరిధిలోని గాదెగూడూరు గ్రామ పంట పోలాలలో అదే గ్రామానికి చెందిన పుత్తా లక్షుమ్మ (75) మహిళ అనుమానాస్పదంగా మృతిచెందినది, ఈ విషయమై ఎస్ఐ రాజగోపాల్ కేసునమోదు చేసుకొని దార్యప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసుల కథనం మేరకు మృతురాలు వేయకాయల సేకరణకు వెళ్ళి గ్రామ సమీపంలోని చాపాడు కాలువ కట్టదగ్గర తలకు రక్తగాయాలతో మృతిచెంది ఉండటం గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలంను ఏఎస్పీ ప్రేరణ్‌కుమార్, డిఎస్పీ నాగరాజు, సిఐలు ఇబ్రహీం, యుగంధర్‌లు పరిశీలించారు. మృతురాలి బందువులు ఎవరిపైన పిర్యాదు చేయకపోవటంతోపాటు వృద్ధురాలు మృతి అనుమానంగా ఉండటంతో పోలీసు క్లూస్‌టీం డాగ్‌స్క్వాడ్ సహాయంతో సంఘటనా స్థలంను క్షుణ్ణంగా పరిశీలించారు. వృద్ధురాలి అనుమానాస్పద మృతిని పోలీసులు చేదించేందుకు పలు రకాల కోణాలలో విచారణలు చేపట్టినట్లు సమాచారం. మహిళలు ఒంటరిగా పంట పోలాలలో వ్యవసాయ పనులు చేసుకొనుటకు గానీ, ఇలా వేపకాలు ఏరుకొనుటకు గానీ, పశువులను మేపుకొనుటకు వెళ్ళాలన్నా రోడ్లప్రక్కన, చెట్లక్రింద, అరుగుల మీద వేళాపాల లేకుండా మద్యం సేవిస్తున్న మందబాబులను చూసి భయభ్రాంతులకు గురౌతున్న ఈరోజుల్లో ఈవృద్ధురాలు అనుమానాస్పద మృతి మరింత భయంను కల్గిస్తున్నది.

## వరదల్లో చనిపోయిన మహిళ కుటుంబానికి 3 లక్షలు సాయం



అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో మృతిచెందిన ఈశ్వరయ్య కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా, జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డిలు

రాజంపేట అర్బన్, జూన్ 20 ప్రభాతవార్త

గత యేడాది నవంబరులో అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయిన దుర్ఘటనలో మరణించిన ఎగువ మందపల్లె గ్రామానికి చెందిన ఈశ్వరయ్య కుటుంబానికి సిఎం సహాయనిధి కింద 3 లక్షలు మంజూరైంది. భార్య మృతి చెందడంతో ఈశ్వరయ్యకు సిఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నేతలు, ఆర్ఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



IVలో

**నందలూరు, ఓబులవారిపల్లెలో పలు రైళ్లు నిలుపుదలకు గ్రీన్‌సిగ్నల్** IVలో

## పాత కక్షలతోనే కృష్ణయ్య హత్య

పులివెందుల రూరల్, జూన్ 14, ప్రభాతవార్త :



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వినోద్‌కుమార్

సింహాద్రిపురం మండలంలోని అంకాళమ్మగూడూరు గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన జంగాల కృష్ణయ్య హత్య పాత కక్షలతోనే జరిగిందని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ వెల్లడించారు. పులివెందుల అర్బన్ పోలీసు స్టేషన్ ఆవరణలో సీఐలు రాజు, మద్దిలేటి, ఎస్సై రోశన్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్య జరిగిన తరువాత విచారణ నిర్వహించి హత్య చేసిన ముద్దాయిలైన కాకర్ల ఉత్తమారెడ్డి, కాకర్ల గౌతమి, కాకర్ల కమలమ్మలను అంకాళమ్మ గూడూరులోని పెట్రోలు బంకు వద్ద రూరల్ సీఐ బాలమద్దిలేటి, సింహాద్రిపురం ఎస్సై రోశన్, సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారన్నారు. ముద్దాయిలపై ఎస్సీ, ఎస్టీ, 323, 324, 355, 307 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు డీఎస్పీ వెల్లడించారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహాశక్తి పేరుతో పెద్ద పీఠ
**యువతకు ఉపాధి కల్పించడం కోసమే నారాలోకేష్ యువగళం పాదయాత్ర**
**యువత భవిష్యత్తు తెదేపా తోనే సాధ్యం**
**ఇంటింటికి నల్లారి కార్యక్రమంలో కిశోర్‌కుమార్‌రెడ్డి వెల్లడి**

పీలేరు, జూన్ 14 ప్రభాతవార్త:



ఇంటింటికి నల్లారి కార్యక్రమంలో ప్రజలకు కరపత్రాలను అందజేస్తున నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తదితరులు

కలికిరి పట్టణంలోని కొత్తపేట వీధి, రామన్‌గర్ కాలనీ, టీబీరోడ్డు, తదితర ప్రాంతాల్లో ఇంటింటికి నల్లారి కార్యక్రమం ఉత్సాహంగా, ఉల్లాసంగా బుధవారం కొనసాగింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో పాటు తెదేపా శ్రేణులు, కార్యకర్తలు, అబిమానులు పలువురు తెదేపా బలోపేతం, నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం మొదలు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వరకు తెదేపా పాలనలో తీసుకున్న నిర్ణయాలు, ఆడపడుచులకు స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన సమజీవనం కల్పించాలన్నదే తెదేపా ఆశయమని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగడం, మహిళ భద్రత, బంగారు భవిష్యత్తు అందించడమే మహాశక్తి పథకం మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని మహిళలకు వివరించారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడం కోసమే యువనేత నారాలోకేష్ యువగళం పాదయాత్ర 4వేల కిలో మీటర్లు, నాలుగు వందల రోజులు చేపట్టారని ప్రత్యేకంగా రాయలసీమ యువతకోం యువనేత నారాలోకేష్ మిషన్ రాయలసీమ కార్యక్రమం కడపలో పెట్టడం జరిగిందని తెదేపా అధికారంలోకి రాగానే యువత భవిష్యత్తు ఆదర్శంగా తీసుకోవడమే నారాలోకేష్ ప్రధాన లక్ష్యం అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి నాలుగేళ్ల కాలంలో పెట్టుబడులు తెప్పించడం, ఆదాయం సష్టిచడం చేతకాక అప్పులు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి సర్పంచి రెడ్డివారిప్రతాప్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మండల అధ్యక్షులు నాజముద్దీన్, మాజీ ఎంపీపీ రహంతుల్లా, వైజాగ్ బాసా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్త్యేశ్వర, వెంకట నారాయణరెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వర్మ, హజరత్, మునాఫ్, మోహన, సుబ్రహ్మణ్యం, తెదేపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి
**విసి ద్వారా కలెక్టర్లకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి దిశా నిర్దేశం**

కడప, జూన్ 14, ప్రభాతవార్త :



ప్రభుత్వ అధికారుల పనితీరు బాగుంటేనే.. ప్రభుత్వ పాలన కూడా సంతృప్త స్థాయిలో సాగుతుందని.. నాణ్యమైన సేవలను అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసిలను ఆదేశించారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా... "జగనన్నకు చెబుదాం.." అర్జీలు, గడప గడపకు మన ప్రభుత్వం, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. పనుల పురోగతి, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా.. గృహనిర్మాణ పథకం అమలు తీరు, జగనన్న భూ హక్కు-భూ రక్ష పథకం, నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల అభివృద్ధి, సచివాలయ సేవలు తదితర అంశాల్లో.. ఇప్పటి వరకు సాధించిన పురోగతి మొదలైన అంశాలపై.. అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమనికి కలెక్టరేట్లోని వీసీ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. జిల్లా ఎస్పీ అన్బు రాజన్, జేసీ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లు హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం.. విసి హాలులో హాజరయిన జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు. మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను విధిగా లక్ష్యాల సాధనకు అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ప్రారంభించిన "జగనన్నకు చేబుదాం.." కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా, అత్యంత నాణ్యమైన, సంతృప్త స్థాయిలో పరిష్కారాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా.. ఏకకాల సమయంలోనే... ప్రజల నుండి వినతిని స్వీకరించడం, అందుకు సంబంధించిన ఆమోదయోగ్యమైన అంశాలను పరిగణలోకి తీసుకుని పరిష్కరించడం జరుగుతొందన్నారు. జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ విషయంలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, పంపిణీ చేసిన కాంపోనెంట్లలో ఏవైనా లోటుపాట్లు ఉంటే.. వెంటనే రీ ప్లేస్ మెంట్ కోసం నమోదు చేయాలన్నారు. జులై 12 నాటికి జిల్లాకు మంజూరైన ఐ.ఎఫ్.పి. ప్యానెల్స్ ను ఆయా తరగతి గదుల్లో ఏర్పాటు చేసి.. వారి నిర్వహణపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో వెంకట్రావు, డీఆర్డీఏ, హౌసింగ్, డ్వామా పిడీలు ఆనంద్ నాయక్, కృష్ణయ్య, యదుభూషన్ రెడీ, పీఆర్, ఆర్ అండ్ బి ఎస్.ఈ. లు శ్రీనివాసులురెడ్డి, మహేశ్వర రెడ్డి, ల్యాండ్స్ సర్వే, రిజిస్ట్రేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన, వినోద, నైపుణ్యాలకు వేదికలు వేసవి శిక్షణా శిబిరాలు

## కలెక్టర్ విజయ్‌రామరాజు



కడప, జూన్ 14, ప్రభాతవార్త

కడప నగర కార్పొరేషన్, ఆర్తి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణా శిభిరాలు.. విద్యార్థుల్లో విజ్ఞాన, వినోద, నైపుణ్య సామర్థ్యాలను పెంపునకు ఎంతో ఉపకరించాయని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కడప మున్సిపల్ కార్పొరేషన్ గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాల ముగింపు మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. కడప నగర కార్పొరేషన్, ఆర్తి ఫౌండేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ వి.విజయ్ రామరాజు దంపతులతో పాటు కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిరంతరం పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలతో కుస్తీలు పడే విద్యార్థులకు.. ఏడాదికి ఒక్కసారి వచ్చే వేసవి సెలవులు వారి ఆటా పాటలు, ఆటవిడుపుకు చక్కటి వేధికలవుతాయన్నారు. ఈ వేసవి శిక్షణా శిబిరాల నిర్వహణలో ఆర్తి ఫౌండేషన్ వారు అందించిన సహకారం అభినందనీయం అన్నారు. నగర కమీషనర్ జి.ఎస్. ఎస్. ప్రవీణ్ చంద్ మాట్లా డుతూ.. ఈ వేసవి సెలవుల్లో నిర్వహించిన శిక్షణా శిబిరాలకు నగర పరిధిలోని విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి అనూ హ్య స్పందన లభించిందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్తి ఇంగ్లీషు మీడి యం స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వేసవి శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న విద్యార్థు లకు సర్టిఫికెట్లు, సాంస్కృ తిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్.అతిధులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివ రామిరెడ్డి, ఎస్.ఎస్.ఏ. పీఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్తి ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ పుచ్చలపల్లి సంధ్య, ప్రతినిధులు అరుణారెడ్డి, దుర్గాకుమారి, భాగ్యమ్మ, సునీల్ కాంత్, సినోరిటా, వలంటీర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీభగవాన్ రామగిరి బాబా 160వ ఆరాధన మహోత్సవాలు

కడప వైద్యవిభాగం, జూన్ 14, ప్రభాతవార్త:



శ్రీభగవాన్ రామగిరి బాబా 160వ ఆరాదన మహోత్సవాలు జయప్రదం చేయాలని శ్రీరామగిరి బాబా సేవా సమితి అధ్యక్షులు షిండే రాజ భాస్కర్‌రావు తెలిపారు. కడప నగరం అక్కాయపల్లె, భవానీ నగర్ రామగిరి బాబా ఆశ్రమం లోని శ్రీభగవాన్ రామగిరి బాబా జీవ సమాధి అయి ఉన్నారు. శ్రీ భగవాన్ రామగిరి బాబా 160వ ఆరాధన ఉత్సవాలు జూన్ 15 నుంచి 19 వరకు అత్యంత వైభవంగా జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. భగవాన్ రామగిరి బాబా జీవ సమాది అయినప్పటికి 160 సంవత్సరాలు పూర్తి అయ్యాని ఇప్పటికి బాబా గారి జీవ సమాధి చుట్టూ 9 సార్లు ప్రదక్షిణలు చేస్తే అనుకున్న కార్యక్రమాలు, కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమన్నారు. శ్రీరామగిరి బాబా 160వ ఆరాదన ఉత్సవాలకు భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. 19వ తేదీ సోమవారం జరుగు అన్నదాన కార్యక్రమాలకు భక్తులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# ఉర్దూ పాఠశాలలో జగనన్న విద్యాకానుక పంపిణీ





పీలేరు, జూన్ 14 ప్రభాతవార్తః

స్థానిక ఆత్తార్ వీధిలో నూతనంగా వాటర్ పైపులైన్ ఏర్పాటుచేశారు. అనంతరం ఉర్దూ పాఠశాలలలో జగనన్న ప్రతిష్మాత్మకంగా చేపట్టిన జగనన్న విద్యా కానుక పథకంలో భాగంగా ఉర్దూ పాఠశాలలో విద్యార్తులకు స్థానిక సర్పంచి హబీబ్ బాషా జగనన్న విద్యా కానుక కిట్లు పంపినీ చేశారు. అనంతరం సర్పంచి మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికే జగనన్న విద్యాకానుక కిట్లు విద్యార్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పంచాయతీ ఆవరణంలోని శ్రీపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గోశాలలో పశువులకు గడ్డి తినిపించారు. పంచాయతీ పరిధిలో పంచాయతీ సిబ్బందికి సమావేశం నిర్వహించి పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించ కూడదని తెలిపారు. పంచాయతీకి చెల్లించాలని టాక్సులు వసూలు చేయడంలో సిబ్బంది లక్ష్యం సాధించడంలో వెనుకబడి ఉన్నారని సిబ బ్బంది నిర్లక్ష్యం వీడి ట్యాక్సు వసూలుపై చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జోహార్, కోఆప్షన్ సభ్యులు రెడ్డిబాషా, వార్డుమెంబర్లు, హబీబ్, షాజహాన్, రమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర మునీర్, కాలనీ చిన్న అల్లాబక్సు, ఈట ప్రసాద్ రెడ్డి శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవికుమార్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జీపీఎస్‌ను కేబినేట్‌లో ఆమోద ముద్ర వేసి నందుకు కృతజ్ఞతలు

పీలేరు, జూన్ 14 ప్రభాతవార్తః



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జీపీఎస్‌ను కేబినేట్‌లో ఆమోదముద్ర వేసినందుకు పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిశంకర్, రాష్ట్ర కార్యదర్శి గోవిందు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి రామమోహన్ తిరుపతి జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, తిరుమల అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, చంద్రశేఖర్, పీలేరు డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. వి.రమణ అధ్యర్యంలో రాష్ట్ర డైరెక్టర్ రాజారెడ్డి, డిపో మేనేజరు బండ్ల కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు, జగన్‌మోహన్‌రెడ్డి జీపీఎస్‌ను క్యాబినేట్ ఆమోదముద్ర వేసినందుకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. అనంతరం డిపో అభివద్ధిపై స్తానిక డిపో మేనేజరు గారితో ఉద్యోగస్తులతో చర్చించి వారి సలహాలు సూచనలుసేకరించారు.

# బాధ్యతలను చేపట్టిన ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి

కలకడ, జూన్ 14 ప్రభాతవార్తః



కలకడ ఎంపీడీఓ కార్యాలయం నందు బుధవారం ఎంపీపీ శ్రీదేవి రవి కుమార్ ఆధ్వర్యంలో నూతన ఎంపీ డీఓ పరమేశ్వర్‌రెడ్డి బాధ్యతలను చేపట్టా రు. ఈసందర్బంగా ఎంపీడీఓ ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ మాట్లాడుతూ ఎంపీ డీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విధుల నిర్వహిస్తున్న మనోహర్‌రాజు డిప్యూ టేషన్‌పై రాయ చోటి కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయానికి బదిలీ అయ్యారని అప్పటి నుంచి నేటి వరకు కలికిరి ఎంపీడీఓ గంగయ్య ఇన్‌చార్జి ఎంపీడీఓగా విధులు నిర్వహించారని నేడు కలెక్టర్ ఆదేశాల మేరకు కలకడ ఎంపీడీఓగా ప్రమోటెడ్ పర మే శ్వరరెడ్డిని నియమించి ఆదేశాలు జారిచేశారని వారి ఆదేశాల మేరకు నూతన ఎంపీడీఓగా పరమేశ్వరరెడ్డిని ఆహ్వానించి శాలువ కప్పి ఎంపీపీ శ్రీదేవి రవి కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కోన గ్రామ సర్పంచి రాజ గోపాల్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటరెడ్డి మృతికి సంతాపం

పీలేరు, జూన్ 14 ప్రభాతవార్తః



స్థానిక ఎల్ఐసీ విశ్రాంతి మేనేజరు రమణారెడ్డి తండ్రి వెంకటరెడ్డి మృతి చెందడంతో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి బుధవారం నాగిరెడ్డి కాలనీలో అతని ఇంటి వద్ద మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఆయన వెంట పీలేరు సర్పంచి హబీబ్‌బాషా, మాజీ సర్పంచి హుమయూన్, ఆనంద, జిలానీ, తదితర వైసీపీ నాయకులు ఉన్నారు.

# మీ రక్తదానం మరో ప్రాణానికి అండ

## – మెడికల్ అధికారి కిరణ్

బి.కొత్తకోట, జూన్ 14, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరో ప్రాణానికి అండగా నిలవాలని బి.కొత్త కోట సి.హెచ్‌సి. మెడికల్ ఆఫీసర్ డా.కిరణ్ హితబోధ చేశారు. బుధవారం ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా బి.కొత్తకోట ఆదిత్య డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ హార్సిలీహిల్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులు, కృషి సంస్థ వారు 63 మంది స్వచ్ఛందంగా 63 యూనిట్ల రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రక్తదాన దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లాలో బి.కొత్తకోట రక్తదాన శిబిరం మొదటి స్థానంలో నిల్వడం హర్షించదగ్గ విషయమని డా.కిరణ్ హర్షం వ్యక్తం చేశారు. రక్తదానం చేస్తే ఆరోగ్యంతో పాటు మరొకరి ప్రాణాన్ని కాపాడడానికి పరోక్షంగా సహకరించినట్లేనని డా.కిరణ్ సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, లయన్స్ క్లబ్ ఆఫ్ హార్సిలీహిల్స్ సభ్యులు హరినాథ్‌రెడ్డి, వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి, సకల విశ్వనాథ్, ఆదిత్య కాలేజ్ ప్రసాద్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కోసం నాయకులు చలో బెంగళూరు

బి.కొత్తకోట, జూన్ 14, ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బుధవారం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ కుమార్తె అల్లుడిని ఆశీర్వదించడానికి బెంగళూరులోని జి.శంకర్ నివాసానికి వచ్చి నూతన వధూవరు లను ఆశీర్వదించారు. విషయం తెలుసుకున్న బి.కొత్తకోట మండలంలోని తెదేపా నాయకులు పెద్దఎత్తున బెంగళూరుకు తరలి వెళ్లారు. ఈ మధ్య మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ కుమార్తె వివాహం బెంగళూరులో వైభవంగా జరిగింది. అప్పట్లో పార్టీ కార్యకలాపాలలో బిజీగా ఉన్న చంద్రబాబునాయుడు నేడు నూతన వధూ వరులను ఆశీర్వదించడానికి ప్రత్యేకంగా బుధవారం వచ్చారు. ఆయనతో పాటు రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెదేపా రాష్ట్ర నాయకులు వస్తుండడంతో బెంగళూరులోని మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ స్వగృహం తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ నాయకులతో కిటకిటలాడింది. బెంగళూరుకు వెళ్లిన టీడీపీ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి మోటుకు శివ, రాష్ట్ర తెదేపా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్, బి.కొత్తకోట ఉప సర్పంచ్ షమీవుల్లా, బీరంగి ఆనంద్, కాశీపల్లి నరసింహులు, రవీంద్ర యాదవ్, గట్టు వెంకటనారాయణ, తెదేపా యువత అధ్యక్షుడు గట్టు అంజి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, రాధాకృష్ణ, సాగర్, రెడ్డప్ప కలిశారు.

# సాగర కులస్థుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

## బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్

బి.కొత్తకోట, జూన్ 14, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలోని సాగర కులస్థుల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని రాజంపేట పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లిలో జరిగిన సాగర సోదరుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని సాగర సాధికార సమితి ఆధ్వర్యంలో సాగర్ల సంక్షేమానికి భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రణాళిక ద్వారా బీసీల్లో చైతన్యంతో పాటు సాగర కులస్థులను ముందుకు తీసుకెళ్లేందుకు తెదేపా కృషి చేస్తోందని చెప్పారు. సాగరులను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్న జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పి రాబోయే ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాలని చంద్రబాబును సీఎంగా చేసుకుంటే సాగరుల సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు సాగర సాధికార కన్వీనర్ తాళ్లపాక వేణుగోపాల్, సాగర కమిటీ అధ్యక్షులు నాగరాజు, మామిళ్ల లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్ట హరినాథ్, కృష్ణప్ప, చెన్నకేశవ, మామిళ్ల హరికృష్ణ, వెంకట రమణ రాజు, దేవదాసు, రాజశేఖర్, వెంకటరామయ్య, కట్టా సరోజమ్మ, వెంకటరమణ, తెదేపా బీసీ విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పోలీసు కానిస్టేబుళ్లకు సన్మానం



మైదుకూరు జూన్ 24, ప్రభాతవార్త

గత 6 సంవత్సరాలుగా మైదుకూరు పోలీస్ స్టేషన్ నందు పని చేస్తూ బదిలీ పై వెళ్తున్న కానిస్టేబుల్లను మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ బి.వి చలపతి, ఎస్. ఐ మద్దులేటి లు బుధవారం స్థానిక అర్బన్ పోలీసుస్టేషన్ నందు ఘనంగా సన్మానించడం జరిగింది, అనంతరం పోలీస్ కానిస్టేబుల్ ఐనా చిన్న సుబ్బయ్య, వీరారెడ్డి, వెంకట సుబ్బయ్య, నాగార్జున రాజు, బాల రంగయ్య, శివ, రామచంద్ర, రఫీ, వల్లి లకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# నేడు టాప్ 3 మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డుల ప్రదానం

## ఎంఈవో టి.ఎం. పద్మలత

మైదుకూరు జూన్ 24, ప్రభాతవార్త

జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం స్థాయిలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో టాప్ త్రీ మార్కులు సాధించిన విద్యార్థి / విద్యార్థులకు అవార్డుల ప్రధాన కార్యక్రమం ఈరోజు ఉదయం 09.00 గంటలకు మైదుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరుగునని మైదుకూరు మండల విద్యా శాఖాధికారి టి.ఎం. పద్మాలత తెలిపారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గంలోని ప్రజా ప్రతి నిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మండల విద్యాశాఖ అధికారులందరూ హాజరౌతున్నట్లు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

రాయచోటి టౌన్, జూన్ 14ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా ఎపిజిఈఎ అధ్యక్షులు ఎర్రప్పరెడ్డి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులు పరిరక్షించాలని సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ ఇవ్వాలని, జిపిఎస్ వద్దని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉద్యోగులందరికీ ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలని, 2019 వరకు నియమించబడిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. డిఏలను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని 12వ పిఆర్సీ ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటే శ్వర్లు, తాలుకా అధ్యక్షులు సాయికుమార్, కార్యదర్శి సుజిత్, ఉపాధ్య క్షులు శ్రీనివాసులు నాయక్, వెంకటరమణ, సంయుక్త కార్యదర్శి వలి, శివరాజశేఖర్, సదాశివారెడ్డి, తాలుకా అధ్యక్షులు సిద్దిరామయ్య, ట్రెజరర్ సాదక్, యోగాం జుల్‌రెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మీకంబగిరిస్వామి కళ్యాణం





రాజుపాళెం, జూన్14, ప్రభాతవార్త.

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో బుదవారం నల్లవాగు క్షేత్రంలో వెలసిన శ్రీలక్ష్మీకంబగిరిస్వామి ఆలయంలో ప్రత్యేక ఆసనంపైన శ్రీలక్ష్మీదేవి, సిద్ధి లక్ష్మి సమేతంగా శ్రీకంబగిరిస్వామివారి ఉత్సవవిగ్రహాల కళ్యాణం పేరు సోముల రామ్మోహన్‌స్వామి ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో హాజరైన భక్తుల గోవిందనామస్వరాల నడుమ ఎంతో కమనీ యంగా జరిగిన కళ్యాణం కనులపండుగగా సాగినది. ఆలయంలో స్వామివారు ప్రత్యేక అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తజనసందోహంగా మారిన ఆలయ ప్రాంగణం కిటకిటలాడిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణంలో ప్రతి ఘట్టం ను నిర్వహించటంతో పాటు విశిష్టతను భక్తులకు విరించారు రామ్మోహన్‌స్వామి, ఎదురు కోళ్ళు ఘట్టం, పూలచెండ్ల ఆట ఎంతగానో ఆకట్టుకున్నది. గ్రామంలోని మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యనిరా ్వహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం రామ్మోన్ స్వామి ఆశీర్వాదాలు తీసుకోనుటకు భక్తులు పోటీపడ్డారు,

# విద్యారంగంలో దేశంలోనే ఏపీ అగ్రగామి..

## – వైసీపీ విద్యార్థి విభాగం కడప జిల్లా అధ్యక్షుడు సాయిదత్త..

కడప కార్పొరేషన్, జూన్ 14, ప్రభాతవార్త:



రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చక్కని బాటలు వేశారని వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం కడప జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సాయి దత్త పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి విద్యార్థులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సూర్యనారాయణ, శంకరాపురం సింధు, అర్జున్, లక్ష్మీ నారాయణ, అనిల్, విద్యార్థి విభాగం నాయకులు శివ, ప్రవీణ్, సందీప్,కార్తీక్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ స్కూలు బిల్డింగ్‌కు శంకుస్థాపన

## – ప్రొటోకాల్ పాటించలేదని విమర్శలు

ఓబులవారిపల్లె, జూన్ 14, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం గాదెల పంచాయతీలోని తల్లెం వారిపల్లె గ్రామంలో అంగన్‌వాడీ బిల్డింగ్‌కు స్థానిక నాయకులు ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్కూలు బిల్డింగ్‌కు బుధవారం శంకుస్థాపన చేశారు. అయితే ఈ పంచాయతీలో ఉన్న సర్పంచిని, ఎంపీటీసీని కానీ పిలిచి గౌరవప్రదంగా వారి నుంచి కార్యక్రమాలు జరిపిన పాపాన పోలేదని పలువురు విద్యావేత్తలు మేధావులు విమర్శిస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశా నికి ప్రథమ పౌరుడు రాష్ట్రపతి అయితే పంచాయతీకి ప్రథమ పౌరుడు సర్పంచ్ అవుతారు. అయితే వీరిని విస్మరించి రాజ్యాంగం బద్ధంగా వారికి రావాల్సిన హక్కులను కాలరాస్తూ కొందరు నాయకులు సర్పంచులను ఎంపీటీసీలను చిన్న చూపు చూస్తూ వస్తున్నారని వారిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా రాజ్యాంగం కల్పించిన హక్కులు భావప్రకటన హక్కు పదవి హక్కులు ఆ పదవులను బట్టి వారికి అందేలా గౌరవించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా సర్పంచ్‌లను ఎంపీటీసీలను విస్మరించకుండా పార్టీ కార్యక్రమాలు లేక ప్రభుత్వ కార్యక్రమాలకు వారిని ఆహ్వానం పలికి గౌరవించాల్సిన బాధ్యత అధికారులపైన, నాయకులపైన ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# భూ పరిహారం చెల్లింపులు త్వరగా చేపట్టాలి

రాయచోటి జూన్ 14, ప్రభాతవార్త



కడప-రేణిగుంట జాతీయ రహదారి- 716కు సంబంధించి నిర్వాసితులకు భూపరిహారం చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లో "కడప - రేణిగుంట జాతీయ రహదారి 716 నిర్వాసితులకు భూ పరిహారం పంపిణీ అంశంపై'' జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ తో కలిసి తాసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్ హెచ్ 716కు సంబంధించి మొత్తం 692.5 ఎకరాలు సేకరిం చాల్సి ఉండగా మొత్తం భూ సేకరణ చేయడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటి వరకు 1470 మంది నిర్వాసితులకు రూ.63.42 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఇంకనూ 585 మందికి దాదాపు రూ.31 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందులో జిల్లాకు సంబంధించి రాజంపేట, నందలూరు, పుల్లంపేట, రైల్వే కోడూరు, ఓబుల వారిపల్లిలలో మండలాల వారీగా ఎన్ని ఫైల్స్ పెండింగ్లో ఉన్నాయి, ఎంత చెల్లింపులు చేయాల్సి ఉందన్న అంశంలో ఆయా తాసిల్దారులతో వివరాలు అడిగి తెలుసు కున్నారు. వచ్చే రెండు వారాల్లోగా 80 శాతం మేర చెల్లింపులు పూర్తి చేయాలని తాసిల్దార్లను ఆదేశించారు. భూములకు సంబంధించి కోర్టులో కేసులు ఉంటే.. ఆ సర్వే నెంబర్లకు సంబంధించిన డబ్బు కోర్టులో డిపాజిట్ చేయాలని సూచించారు. ఏ అవార్డుకు ఎంత నగదు చెల్లింపు చేశారన్న వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. మండలాలలో కొన్ని సర్వే నెంబర్లకు సంబం ధించి యజమానులను గుర్తించలేక పోతున్నామని, వారి వారసులు గాని సం బంధిత వ్యక్తులు గాని అందుబాటులో లేరని తాసిల్దారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. రెవిన్యూ రికార్డులలో నో టైటిల్ భూములకు సంబంధించి... వ్యక్తులు లేక పోయినా, సంబంధిత వ్యక్తులను గుర్తించ లేక పోయినా సదరు సర్వే నెంబర్లను ఒక పబ్లిక్ నోటీసు ద్వారా ప్రకటనను జారీ చేసి అందుకు సంబంధించిన పరి హారం సొమ్మును కోర్టులో డిపాజిట్ చేయాలని సూచించారు. సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఎన్‌హెచ్ డిప్యూటీ మేనేజర్ వెంకటరమణ, రాజంపేట డివిజన్ తాసిల్దార్లు పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించండి

కడప కార్పొరేషన్, జూన్ 14, ప్రభాతవార్త:



కడప నగరంలోని 36వ డివిజన్ పరిధిలోని అగాడి కాలువ కట్ట వీధి, సాయిపేట కట్ట కింద హరిజనవాడ ప్రాంతాల్లో సుమారు పది రోజులుగా మంచినీటి సమస్యలతో సతమతమవుతున్నారని జనతా రాష్ట్ర అధ్యక్షులు వై.ప్రతాపరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు ఆచారి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కడప నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానికతతో కలిసి కమిషనర్‌కు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. నీరు లేక స్థానికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారని బాధను వ్యక్తం చేశారు.

# నీట్ ఫలితాల్లో ఆకాష్ విజయగర్జన..

కడప కార్పొరేషన్, జూన్ 14, ప్రభాతవార్త:





ఎన్టీఏ నిర్వహించిన నీట్ (యూజీ) ఫలితాలు ఆకాష్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన కటారు సింధు మీన 720 మార్కులకు 641 మార్కులు సాధించి కడప నగరంలోనే మొదటి స్థానంలో నిలిచింది. 500 పైబడిన మార్కులను 12 మంది విద్యార్థులు సాధించారని ఆకాష్ ఇన్స్టిట్యూట్ అకాడమీ హెడ్ జేఎండీ అప్సర్ బాషా, బ్రాంచి మేనేజర్ నరసింహులు, రాజా సుధీర్‌లు పేర్కొన్నారు. క్యాటగిరి పరంగా సుమారు 20 మంది విద్యార్థులకు మెడిసిన్ సీటు వచ్చే అవకాశం ఉందన్నారు. బుధవారం ఎర్రముక్కపల్లెలోని ఆకాష్ ఇన్స్టిట్యూట్ అకాడమీ ఎదుట విజయం సాధించిన విద్యార్థులు ఇతర విద్యార్థులతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి పెద్ద సంబరాలు చేశారు. కేక్ కట్ చేశారు. అనంతరం ఎర్రముక్కపల్లె సర్కిల్ మీదుగా కోటిరెడ్డిసర్కిల్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇస్మాష్‌రియ, సరంశెట్టి సాయి, సింధు, పసుపులేటి, వెంకట దాశరధ రామ, అశ్విన్, నాగభవ్యతేజారెడ్డి, ఎం.లక్ష్మి, నరసింహ, సాయి, చేతన్, ధీరజ్, ముదివేడు, లిఖిత, రాహిత్య, వెంకట్, పూజిత, అంజలి వంటి తదితర విద్యార్థులకు 500 మార్కులు పైబడి సాధించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు దామోదర్‌రెడ్డి, దినేష్‌కుమార్, భరత్ విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్లి నివాస స్థలం వద్ద స్మశాన వాటికను రద్దు చేయండి

కడప కార్పొరేషన్, జూన్ 14, ప్రభాతవార్త:



తాము నివసిస్తున్న కాలనీ అతి సమీపాన ఉన్న స్మశాన వాటికను తొలగిం చాలని కడప నగర శివారులో ఉన్న రుద్రభారతిపేత హిప్రజాలు కడప నగర పాలక సంస్థ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో వివరిస్తూ మేము ఎటువంటి ఆశ్రయం దొరకక ఉన్న సమయంలో అప్పట్లో కలెక్టర్ బాబురావు మాకు రేషన్ కార్డులు, ఆదార్ కార్డులు, ఇంటి స్థలాలు మంజూరు చేశారని గత 30 సంవత్సరాలుగా రుద్రభారతిపేట సమీపంలో నివాస స్థలాలు ఏర్పాటు చేసుకొని అక్కడే జీవిస్తున్నామని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో అక్కడ స్మశాన వాటిక ఏర్పాటు చేశారని వారు తెలిపారు. కమిషనర్ చొరవ తీసుకొని మా కాలనీకి సమీపాన ఏర్పాటు చేస్తున్న స్మశాన వాటికను రద్దు చేయాలని వారు కోరారు.

# తంబళ్లపల్లె విద్యార్థికి ఎంసెట్‌లో 45వ ర్యాంక్

తంబళ్లపల్లె, జూన్ 14, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ కొండ కింద బాలకవారిపల్లెకు చెందిన గోళ్లపల్లె భాస్కర్‌రెడ్డి కుమారుడు మహేందర్‌రెడ్డికి ఏపీ ఎంసెట్ ఇంజినీరింగ్ విభాగంలో 146.33 మార్కులు సాధించి 45వ ర్యాంకు సాధించాడు. మహేందర్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి కురభలకోట మండలం తెట్టు జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయుడుగా పని చేస్తుండగా భార్య రేణుక గృహిణిగా ఉన్నారు. మహేంద్రరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఐఐటీలో కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించడమే తన జీవితాశయమని తెలిపారు. ఈ మధ్య విడుదలైన తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో మహేంద్రరెడ్డికి 56వ ర్యాంకు రావడం విశేషం. మహేందర్‌రెడ్డి ఎంసెట్‌లో 45వ ర్యాంకు సాధించడంపై తల్లిదండ్రులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, తన సొంత గ్రామ ప్రజలు అభినందించారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు అడ్డగించిన తండ్రీకొడుకులపై కేసు నమోదు

కడప క్రైం, జూన్ 14, ప్రభాతవార్త:

కడప నగరం గోకుల్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ విధులను అడ్డుకోవడంతో పాటు దూషించిన తండ్రి, కొడుకులపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ నాగరాజు తెలిపారు. సీఐ వివరాల మేరకు కడప బాలాజీనగర్‌కు చెందిన బసిరెడ్డి తన కొడుకు సునీల్‌తో కలిసి బుధవారం గోకుల్ సర్కిల్ వద్దకు వచ్చారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు తండ్రీ కొడుకులు కానిస్టేబుల్‌పై దురుసుగా ప్రవర్ధించడంతో ఈ మేరకు కానిస్టేబుల్ ఫిర్యాదు చేయడంతో ఇరువురిపై కేసు నమోదు చేసి వవిచారిస్తున్నట్లు తెలిపారు.

# 39వ డివిజన్ అధ్యక్షులుగా షేక్ ఆరీఫుల్లా

కడప వైద్యవిభాగం, జూన్ 14, ప్రభాతవార్త:



నగరంలోని 39వ డివిజన్ తెదేపా డివిజన్ అధ్యక్షులుగా షేక్ ఆరీఫుల్లాను నియమిస్తూ తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా నగరంలో బలోపేతం కోసం ప్రతి డివిజన్‌లోనూ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 39వ డివిజన్ ఉపాధ్యక్షులుగా షేక్ గౌస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ రాజా సాహెబ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా షేక్ ఖాజామైనుద్దీన్, షేక్ అయాజ్ అహ్మద్ బాషా, షేక్ మాషిన్ బాషా, షేక్ సొహెల్ బాషా, కార్యదర్శులుగా షేక్ షబ్బీర్, రెడ్డయ్య, షేక్ మహ్మద్ గౌస్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, 47వ డివిజన్ ఇన్‌ఛార్జి జనార్ధన్‌రెడ్డి, 38వ డివిజన్ ఇన్‌ఛార్జి షేక్ ఆదిల్ పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలి

## – టీడీపీ నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య



కడప వైద్యవిభాగం, జూన్ 14, ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాలనీలోని నానాపల్లె లేఅవుట్‌లో జగనన్న కాలనీ నిర్మించడం జరుగుతోంది. అక్కడ ఎటువంటి మౌలిక వసతులు లేక అక్కడ ఇళ్లు నిర్మించుకున్న వవారు గోడలకు క్యూరింగ్ చేసేందుకు నీరు లేక ట్యాంకర్లతో డబ్బులు పెట్టుకొని కొనే స్తోమత లేక అక్కడి వారు చాలా ఇబ్బంది పడుతున్నారని టీడీపీ నగర అధ్యక్షుడు కొండా సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి సమస్యలు పరిష్కరించాలని ఆయన వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వారికి కొండా సుబ్బయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జిలు బండి జయశేఖర్, కొండ్రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాదెల దస్తగిరి, ఐటీడీపీ సిటీ అధ్యక్షులు, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కదిరివాండ్లపల్లె పాఠశాలకు డెస్కుల పంపిణీ

చిన్నమండెం, జూన్ 14ప్రభాతవార్త:



మండలంలోని వండాడి గ్రామం కదిరివాండ్లపల్లె ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామ సర్పంచ్ ముసల్‌రెడ్డి, కుటుంబ సభ్యులు బుధవారం 50 వేల రూపాయలు విలువ చేసే 12 డెస్కులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే ఎంఈవో సూచన మేరకు పాఠశాల వరండా గదిగా మార్చడం, 500 లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి ట్యాంకర్‌ను ఆ గ్రామ వైసిపి సీనియర్ నాయకుడు రంగారెడ్డి త్వరలోనే ఏర్పాటు చేస్తానన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా మేము సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎవో శివానాయక్, పాఠశాల ఉపాధ్యాయుడు రెడ్డిప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

గాలివీడు, జూన్ 14ప్రభాతవార్త:



మండలంలోని చీమలచెరువుపల్లి పంచాయతీరెడ్డి వారిపల్లెలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈనెల 12వ తేదీన గణపతి పూజ, గంగా నయనం, రక్ష బంధనము, 13వ తేదీన ప్రాతకాల పూజ జప పారాయణం , సవగ్రహ సుదర్శన మూల మంత్ర హోమం, స్వామివారి విగ్రహ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 14వ తేదీన హోమంలతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పూర్తి చేశారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## వైఎస్. జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

రాయచోటి, జూన్ 14ప్రభాతవార్త:4



రాయచోటి పట్టణం కాంట్రాక్ట్ పారా మెడికల్ ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్య మంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెఏసి రాష్ట్ర కన్వీనర్ ఎర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, జిల్లా కన్వీనర్లు ఎస్. ఖాదర్‌బాషా, బి రవిశంకర్, ఎం. సుదర్శన్‌రాజు, డి. రామచంద్ర, ఎం. ధర్మా రెడ్డి, వెంకటరమణ, ఖదీర్,

## సచివాలయంలో తనిఖీ చేసిన ఎంపిడివో



రామాపురం , జూన్ 14ప్రభాతవార్త:

మండలంలోని చిట్లూరు, హసనాపురం, నల్లగుట్టపల్లి, కొత్తపల్లి గ్రామ సచివాలయాలను బుధవారం ఎంపిడివో హైదర్‌వల్లి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి సమయపాలన పాటించాలన్నారు. సచివాలయానికి వచ్చే ప్రతి ఒక్కరి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ



దువ్వూరు, జూన్ 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిన్నబాకరాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మంచాల రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్న గ్రామంలో గతంలో పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం జగనన్న విద్యాకానుక, మధ్యాహ్న భోజనం పథకం తదితర వసతులతో హాజరు శాతం పెరిగిందన్నారు. ప్రభుత్వ పథకాల వల్ల పాఠశాలల్లో విద్యార్థులు అధికంగా చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ్‌కుమార్, ఎమ్మార్పీ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

### 'వార్త'కు స్పందన

## ప్రభుత్వ స్థలం కబ్జాపై విచారణకు కలెక్టర్ ఆదేశం

ఆక్రమిత భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు



రాజంపేట అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె రెవెన్యూ పొలంలో ప్రభుత్వ స్థలం కబ్జాపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ విచారణకు ఆదేశించారు. గురువారం 'వార్త' దినపత్రికలో 'నందలూరు 50 లక్షలు విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జాకు రంగం సిద్ధం' వార్త వెలువడిన సంగతి తెలిసిందే. ఈ వార్త కథనంపై విచారణకు కలెక్టర్ ఆదేశించారు. ఆక్రమణలు జరగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో నందలూరు తహశీల్దారు, ఇరిగేషన్ డిఇ మర్రెడ్డి, జెఇ రాజన్నలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విఆర్‌ఒ చంద్రశేఖర్‌రాజు, గ్రామ సర్వేయర్ వెంకటేశ్, గ్రామ సహాయకులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన పిల్లర్లను జెసిబి సాయంతో తొలగించారు. అనంతరం ప్రభుత్వ భూమి అంటూ ఇతరులు ఎవరు ప్రవేశించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ విఆర్‌ఒ చంద్రశేఖర్ రాజు బోర్డు ఏర్పాటు చేశారు.

## వైభవంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

పుర వీధులలో స్వామివారి గ్రామోత్సవం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



బద్వేలు అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త :

పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవస్థానం అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం టిటిడి వేద పండితులు మనోహరాచార్యులు, ఎ.నరసింహాచార్యులు బృంధం, హరికృష్ణాచార్యులు, దినేష్ కృష్ణ, వెంకటేశాచార్యులు, పవన్ కుమార్ చార్యుల వేద మంత్రాలతో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్రోక్తంగా నిర్వహించడం జరిగింది. గత నాలుగు రోజులుగా స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. స్వామివారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పురవీధుల గుండా స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం వెంబడి నంద్యాల ప్రసాద్ వారిచే రామదండు సాంస్కృతిక కార్యక్రమాలు పలుకురిని ఆకట్టుకునే విధంగా నిలిచాయి. గ్రామోత్సవంలో పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి మంచినీరు వార పోసి, కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు వి.వి.రమణ, కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, కమిటీ సెక్రటరి గొడిసిపాటి అంకయ్య, తాతనబోయిన వెంకట సుబ్బయ్య, కంచర్ల గంగిరెడ్డి, మాడపూరు వెంకట రమణ, సిరిగిరి నారాయణ, నాగూరు సిద్దయ్య, చీదెళ్ళ వెంకట రమణయ్య, కటారు పీరయ్యతో పాటు తుంగా శేషయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తారు జగదీష్, అడ్వకేట్ సాయి చరణ్, ముచ్చర్ల ప్రవీణ్, అనిత్, పబ్బతి సాయి సుమంత్, చీదెళ్ళ సాయి, బండారు సురేష్ బాబు, పత్తి హరీష్, సర్వేయర్ పెంచలయ్య, సాయి, హరీష్, ధనలక్ష్మీ, రుక్మిణితో పాటు పలువురు కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## సోమశిల నుండి బద్వేలుకు నీళ్ళిచ్చే జీవో కనుమరుగేనా?

– బిజెపి ఛార్జిషీట్ కమిటీ మెంబర్ జయరాములు



బద్వేలు, జూన్ 14 ప్రభాతవార్త :

సోమశిల వెనుక జలాల నుండి 1 టిఎంసీ నీటిని గోపవరం మీదుగా బద్వేలు చెరువులకు మళ్ళించేందుకు జీవో తెస్తే ఇంత వరకూ ప్రభుత్వం పట్టించుకోలేదని బిజేపీ ఛార్జిషీట్ కమిటీ మెంబర్ జయరాములు అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు నీటి పారుదల శాఖ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ జీవో నెంబర్ 197 ను తెస్తూ సోమశిల నుండి అట్లూరు, గోపవరం, బద్వేలు మండలాల చెరువులకు నీటిని నింపేందుకు ముందుకొచ్చారు. అయితే ఇంత వరకూ ఆ జీవోను వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడమే గాక పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 1 టిఎంసీ నీరు బద్వేలుకు రావడం వలన మూడు మండలాల్లో 33 చెరువులు నీటితో కలకలలాడడమే కాకుండా త్రాగు, సాగునీటికి ఎలాంటి కష్టాలు లేకుండా ఉంటుందన్నారు. అయితే బద్వేలు ప్రజలు అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపిస్తే ఇంత వరకూ ప్రభుత్వం ప్రజల రుణం తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జిల్లా వాసి అయి ఉండి కూడా కనికరం లేకుండా పోయిందని, దీనికి తోడు ఒక్క నాయకుడు కూడా సోమశిల నుండి నీరు తెచ్చే జీవోను ముందుకు తీసుకెళ్ళలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ నాయకులు చేసిన కబ్జాలపై అధికారులు, ముఖ్యమంత్రి విచారణ జరిపించి ప్రభుత్వం భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా అట్లూరు మండలం నల్లాయపల్లె గ్రామ పొలాల్లో ప్రభుత్వ భూమి పూర్తిగా వైసీపీ నాయకులు కబ్జా చేయడం జరిగిందని, అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని కబ్జాకు గురైన భూమిని రక్షించాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

రామాపురం, జూన్ 14ప్రభాతవార్త:



మండలంలోని నీలకంఠరావుపేటకు చెందిన పటాన్ ఖలీద్ (34) అనే వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే రామాపురం మండలం నీలకంఠరావుపేట చెందిన పఠాన్ ఖలీద్ కూలి పని చేసుకునేవారు. ప్రతిరోజు మాదిరే బుధవారం అదే గ్రామంలోని సయ్యద్‌ఖాన్ ఇంటి నిర్మాణం కోసం బేల్దారి కూలి పనికి వెళ్లాడు. అక్కడ పనిచేస్తూ ఉండగా 4 సంవత్సరాల క్రితం ఇంటిపైన విద్యుత్ వైరుకు కట్టే కట్టి కడ్డీ కట్టడం వల్ల కడ్డీకి కరెంట్ పాస్పై విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. తీవ్ర గాయాలతో ఉన్న పఠాన్ ఖలీద్ చికిత్స కోసం 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలిస్తూ ఉండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతిని శవ పరీక్షకై కడప రిమ్స్‌కు తరలించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్ఐ కొండారెడ్డి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యాశాఖ ఆదేశాలను పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

– ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి



పోరుమామిళ్ళ రూరల్, జూన్ 14ప్రభాతవార్త:

విద్యాశాఖ ఆదేశాలను అమలు చేయని కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం పోరుమామిళ్ళలోని అంబేద్కర్ భవన్ ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ళలో ఉన్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు విద్యాశాఖ ఆదేశాలను ఏ మాత్రం పట్టించుకోకుండా అక్రమ సంపాదనే ధ్యేయంగా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ, పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, షూ, టై వంటి స్టేషనరీ అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారన్నారు. విద్యాశాఖ ఆదేశాలను పాటించని విద్యాసంస్థపై జిల్లా విద్యాశాఖాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, లోకేష్‌లు పాల్గొన్నారు.

## నందలూరు, ఓబులవారిపల్లెలో పలు రైళ్ల నిలుపుదలకు గ్రీన్‌సిగ్నల్

ఓబులవారిపల్లె, జూన్ 14, ప్రభాతవార్త:



ఇటీవల కొంత కాలంగా ఓబులవారి పల్లె మరియు నందలూరు రైల్వే స్టేషన్లలో రైళ్ల నిలుపుదల చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయితే ఈ మధ్య కాలంలో బీజేపీ నాయకులు కొంత మంది రాజకీయ నాయకులు కేంద్ర మంత్రులతో చర్చించి యధావిధిగా రైలు రాకపోకలకు స్టాపింగ్‌కు అనుమతి ఇవ్వడం జరిగిందని బీజేపీ రాజంపేట పార్లమెంటు కన్వీనర్ లోకేష్ కుమార్ వినతి మేరకు కడప విశాఖ, తిరుమల, తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లు, కొల్హాపూర్, హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నందలూరులో నిలుపుదలకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారని వారు తెలిపారు.

## సీతారాముల విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మండల కన్వీనరు

పులివెందుల, జూన్ 14, ప్రభాతవార్త :



వేముల మండలంలోని చాగలేరు ఎస్సీ కాలనీలో నూతనంగా టీటీడీ, దాతల సహకారంతో సుమారు రూ.55 లక్షల వ్యయంతో నిర్మించిన సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ వేడుకలో బుధవారం వేముల మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, వేముల జడ్పీటీసీ కోగటం వెంకట బయపురెడ్డి, వేముల వైకాపా నాయకులు చల్లా వెంకట నారాయణ, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వీరికి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. అతిథులకు సర్పంచి అర్జున ఆధ్వర్యంలో దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. దేశపు ఎద్దులచే బండలాగుడు పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతిగా రూ.35వేలు మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, రెండు, మూడు వరుస బహుమతులను వారు అందించారు. కార్యక్రమంలో మాజీ సొసైటి అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, చంద్రశేఖ్‌రెడ్డి, గండి పాలకవర్గ సభ్యులు రెడ్డెయ్య, ఇళ్లూరు సాంబశివారెడ్డి, సర్పంచి అర్జున శ్రీనివాసులు, లక్కు సుబ్బారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, భాస్కర్, హరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దయ్య, వెంకటశివయ్యలను పరామర్శించిన టిడిపి నేత శివప్రసాద్ నాయుడు

చిన్నమండెం, జూన్ 14ప్రభాతవార్త:



చిన్నమండెం మండలం దేవగుడిపల్లి గ్రామం కురవపల్లిలో శివయ్య కుమారుడు పెద్దయ్యను, దేవగుడిపల్లిలో పక్షపాతంతో బాధపడుతున్న వెంకట శివయ్యను బుధవారం టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు గట్టబాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్లగూర రామాంజులు, మాజీ సర్పంచ్ మల్లికార్జున, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాయచోటి ప్రధాన కార్యదర్శి కుర్రపోతుల శివశంకర్, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి మట్లి శ్రీనివాస నాయుడు తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 14ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ పంచాయతీ ఉద్దికట్ట వీధి, దర్గా దగ్గర మంచినీటి పైప్‌లైన్ డామేజ్ కావడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుండడంతో మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ దృష్టికి వడంతో బుధవారం సర్పంచ్ కొత్త నిధులను వెచ్చించి సమస్యను పరిష్కరించారు. పంచాయతీలో ఏమైన సమస్య వచ్చినా నా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని, ప్రజా సేవలో ఎల్లప్పుడు ముందుంటానన్నారు. పైప్‌లైన్ సమస్య బాగుచేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వైకాపా ప్రభుత్వానికి రాజంపేట అభివృద్ధి పట్టదా?


అసైన్డ్ భూములు వారికేనా? : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య



రాజంపేట అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గ అభివృద్ధిని జగన్ సర్కార్ పూర్తిగా విమర్శలు చేస్తుందని, ఓట్లు, సీట్లు తప్ప మరేమి చూడడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసైన్డ్ భూములకు భూరాబందులు వచ్చి తన్నుకుపోతున్నాయన్నారు. ఉన్నవారికే భూములు ఇస్తున్నారని ఆరోపించారు. అన్నమయ్య ప్రాజెక్టు గురించి మరచిపోయారన్నారు. మెడికల్ కాలేజీ అడ్రస్సు లేదన్నారు. రాజంపేటకు స్పోర్ట్స్ యూనివర్శిటి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నందలూరు ఆల్విన్ పరిశ్రమలో ప్రత్యామ్నాయంగా మరొక పరిశ్రమ స్థాపించాలని డిమాండ్ చేశారు. వైకాపా పాలకులు నియోజకవర్గ అభివృద్ధిని కాదని అనుచరుల అభివృద్ధి చూసుకుంటున్నారని విమర్శించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి పి.మహేష్, ఎం.శివరామకృష్ణదేవర, ఎంఎస్ రాయుడు, కోటేశ్వరరావు, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నూరు అరుంధతివాడలో రామాలయం ప్రారంభం



రాజంపేట అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం మన్నూరు అరుంధతివాడలో కొత్తగా నిర్మించిన సీతారామ లక్ష్మణ ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డిలు పాల్గొన్నారు. రామాలయం పూర్తయిన సందర్భంగా పురోహితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పిండిబోయిన రాము యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు, జూన్ 14 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని ఎర్రచెరువుపల్లె గ్రామ పంచాయతి నందు చెన్నయ్యగారిపల్లె గ్రామంలో రైతుభరోసా కేంద్రాన్ని, పాఠశాల నూతన భవనాన్ని మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి కార్యక్రమాలు రైతులకు అందుబాటులో దగ్గరగా ఉండేవిధంగా ప్రతి గ్రామంలో రైతుభరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారికి అవసరమైన ఎరువులు, విత్తనాలు సరఫరా, రైతులు పండించిన వాటిని కొనుగోలు చేసేందుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అదే గ్రామంలో జరిగేవిధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో దూర దృష్టితో ప్రతి గ్రామంలో ఈ విధమైన రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు వారి యొక్క శ్రేయస్సుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు వారి ఉజ్వల భవిష్యత్తు కోసం నాడు నేడు కింద నూతన భవనాలు ఏర్పాటు, పాఠశాల ప్రారంభమైన రోజునే వారికి విద్యాకానుకను అందజేసి వారియొక్క విద్యకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు గండికోట ఉషాసుబ్బారెడ్డి, అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అమీర్, మండల కోఆప్షన్ సభ్యులు కలీం, ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, ఎంఇఒ గంగిరెడ్డి, వైసిపి నాయకులు ఒర్సు శ్రీను, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ

రాయచోటి, జూన్ 14ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఎస్ఎం కాలనీకి చెందిన చంద్రావతి 8వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు హరీష్ చంద్ ఆర్థిక సాయంతో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడా నికి లయన్స్ క్లబ్ అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు హరీష్ చంద్ మాట్లాడుతూ తమ తల్లి జ్ఞాపకార్థం చీరలు పంచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు సుబ్బారెడ్డి, వినోద్‌కుమార్ నాయక్, నాయక్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గంగనేరు ప్రాజెక్టు చెరువులో చేపల వేలంపాట



రామాపురం, జూన్ 14ప్రభాతవార్త:

మండలంలోని రాచపల్లి పంచాయతీ గంగనేరు సమీపంలో ఉన్న గంగనేరు ప్రాజెక్టును చేపల చెరువు వేలంపాటకు మత్స్యశాఖ అధికారి మోహన్‌క్రిష్ణ ఆధ్వర్యంలో బుధవారం చేపలవేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1432 పసలి ప్రకారం గంగునేరు ప్రాజెక్టు చేపల బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ వేలంపాటలో ఐదుగురు పాట పాడగా అందులో ఏ నాగప్రసాద్‌రెడ్డి లక్ష రూపాయలకు వేలంపాట దక్కించుకున్నారు. కాలపరిమితి 2023 జూలై 1 నుండి 2024 జూన్ 30 వరకు కాలపరిమితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు రామాంజనేయులు నాయక్, ఆ గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి, పంచాయతీ సెక్రటరీ బిందు, ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

సుండుపల్లి, జూన్ 14ప్రభాతవార్త:



చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రామజయచంద్ర చేతుల మీదుగా బుధవారం పెద్దగొల్లపల్లె ఎంపిపి పాఠశాలలో విద్యార్థులకు బ్యాగ్, పాఠ్యపుస్తకా లు, మూడు జతల బట్టలు, బెల్టు వంటివి విద్యార్థులకు ఉపాధ్యాయులు సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే తమ జీవితాలను క్రమశిక్షణతో పాటు సేవ గుణం కలిగి ఉండాలని, తల్లిదండ్రుల కు, గురువులకు కీర్తి ప్రతిష్టలు తెవాలని అది విద్యతోనే సాధ్యమన్నారు. గాంధీజి కలలుగన్న గ్రామ స్వరాజ్యం మన ముఖ్యమంత్రితోనే సాధ్యమైందని, దేశం గర్వించదగ్గ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని సంతృప్తి వ్యక్తం చేశారు. స్కూల్ ఛైర్మెన్ రెడ్డిచెర్ల రెడ్డెమ్మ, సోమినేని నాగేంద్ర, తిమ్మయ్య పాల్గొన్నారు.

## ఘనంగా రంగయ్యస్వామి ఆరాధనోత్సవం

చిట్వేలి, జూన్ 14 ప్రభాతవార్త



శ్రీ శాంతానాంద రంగయ్యస్వామి 16వ ఆరాధోనత్సవాలు బుధవారం చిట్వేలి మండలంలోని నగిరిపాడు గ్రామంలో రంగనాయక స్వామి మఠం నందు ఘనంగా నిర్వహించారు. వందలాదిగా వివిధ ప్రదేశాల నుంచి తరలివచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ ఈశ్వరమ్మ అమ్మవారికి పుష్పాభిషేకం, పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ రకాల పిండివంటలతో అమ్మవారికి నివేదన సమర్పించారు.

## మామిడి తోటలలో కొమ్మల కత్తిరింపులకు మంచి అదును

చిన్నమండెం, జూన్ 20 ప్రభాతవార్త



కాయల కోత తర్వాత మామిడి తోటల్లో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల పైన జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. రవిచంద్రబాబు చిన్నమండెం మండలం దిగువగొట్టి వీడు పంచాయతీ నందు విశ్వనాథరెడ్డి అనే రైతు మామిడి తోటలో కొమ్మలను ఎలా కత్తిరించాలి ఎటువంటి ఎరువులు వేయాలి అనే దానిపైన రైతులకు డెమో చూసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విరివిగా రైతులు పాల్గొనడం జరిగింది నాణ్యమైన దిగుబడి రావాలంటే మామిడి తోటల్లో కొమ్మల కత్తిరింపు తప్పనిసరి. కాయలు కోసిన తర్వాత ఏడు నుంచి పది రోజులు చెట్లకు విశ్రాంతినిచ్చి జులై 15లోగా కొమ్మల కత్తిరింపులు చేయాలి. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్యరశ్మి గాలి లోపలికి ప్రసరించేలా తల పైన కొమ్మలను కత్తిరించాలి. చీడపీడలు ఆశించిన కొమ్మలను కత్తిరింపులు చేయాలి. కాయల కోత తర్వాత తోటలలో పడి ఉన్న టెంకలను ,ఎండు పుల్లలను ఏరి కాల్చి వేయాలి. కొమ్మల కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన పెద్ద కొమ్మలు భాగానికి బోర్డు పేస్టు పూయాలి. అదేవిధంగా చెట్లు పూర్తిగా తడిచేలాగా మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. కత్తిరింపులు తర్వాత చెట్ల వయసును బట్టి ఎరువులు వేయాలి. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని ఏర్పాటు చేసుకోవాలి. ఈ కార్యక్రమం నందు ఉద్యాన శాఖ అధికారి వనిత, సచివాలయ సిబ్బంది రాజేష్, రైతులు పాల్గొన్నారు.